# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

www.suryaaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్




శుక్రవారం 30
ఆగస్టు 2024, పేజీలు 08


# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

**- రాష్ట్ర ఎన్నికల కమీషనర్ పార్థసారథి**

**మంచిర్యాల ప్రతినిధి, 29ఆగస్టు, సూర్య మేజర్ న్యూస్ :**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సన్నద్ధం కావాలని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ పార్థసారథి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్, పంచాయతీరాజ్ కమీషనర్ అనితలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమీషనర్ మాట్లాడుతూ నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, 3 దశలలో గ్రామ పంచాయతీ ఎన్నికల అనంతరం ఎం.పి.టి.సి., జెడ్.పి.టి.సి. ఎన్నికలు, తరువాత పురపాలక సంఘాల ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఈ క్రమంలో ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలని తెలిపారు.




మిగితా. 2లో

# గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 29 ఆగస్టు సూర్య మేజర్ న్యూస్**

గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్, పంచాయితీ రాజ్ కమిషనర్ అనిత లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పంచాయతీ అధికారులు, రాజస్వ మండల అధికారులు, డివిజనల్ పంచాయతీ అధికారులతో ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ సిబ్బంది వివరాల సేకరణ, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, బ్యాలెట్ బాక్స్ ల లభ్యతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మిగితా…7లో

## క్రీడారంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 29 ఆగస్టు సూర్య మేజర్ న్యూస్**

క్రీడలతో శారీరక దారుఢ్యం, మానసిక ప్రశాంతత లభిస్తాయని, క్రీడారంగ అభివృద్ధికి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఏ. ఆర్. హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించిన క్రికెట్ పోటీలకు జిల్లా ఎస్.పి. డి.వి. శ్రీనివాస్ రావు, జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి లతో కలిసి హాజరై మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని, క్రీడలలో గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని, నిజజీవితంలో ఎదురయ్యే ప్రతి సందర్భంలో క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని అన్నారు. జాతీయ క్రీడ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రికెట్ పోటీలలో నాలుగు జట్లుగా విభజించడం జరిగిందని, రెవెన్యూ ఎలెవన్ టీం, పోలీస్ ఎలెవన్ టీం, టీచర్స్ ఎలెవన్ టీం, మీడియా టీంలు పోటీలలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. మొదటగా పోలీస్ టీం, మీడియా టీం మధ్య జరిగిన మ్యాచ్ లో పోలీస్ టీం, రెవెన్యూ టీం, టీచర్స్ టీం మధ్య జరిగిన మ్యాచ్ లో టీచర్ టీం గెలవడం జరిగిందని తెలిపారు. అనంతరం పోలీస్ టీం, టీచర్ టీంల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ లో పోలీస్ టీం విజేతగా నిలిచిందని తెలిపారు. స్నేహపూర్వక వాతావరణంలో క్రీడలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కరు క్రీడలను జీవితంలో భాగం చేసుకోవాలని తెలియజేశారు. శారీరక శ్రమతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని, మంచి వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందని తెలిపారు. క్రీడలలో గెలుపు, ఓటములు సహజం అని, నిజ జీవితంలో క్రీడా స్ఫూర్తిని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సమాయత్తం కావాలి

**- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి**

**నిర్మల్ ఆగష్టు 29, సూర్య మేజర్ న్యూస్**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సమాయత్తం కావాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, జెడ్పీ సీఈఓలు, డీపీఓలు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో హైదరాబాద్ నుండి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా క్షేత్రస్థాయిలో ఎన్నికల ప్రక్రియ ఏర్పాట్లను పగడ్బందీగా చేపట్టాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ఎన్నికల నిర్వహణకు గాను ప్రతి వార్డుకు ఒక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు కొరకై ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో పర్యటించి 650 ఓటర్లు మించిన వార్డులలో రెండవ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని సూచించారు. మూడు దశలలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని,అనంతరం ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు,చివరగా మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని వెల్లడించారు. ఎన్నికల నిర్వహణకు గాను అవసరమైన జోనల్ ఆఫీసర్ మైక్రో అబ్జర్వర్ ఎఫ్ ఎస్ టి వి ఎస్ టి ఎస్ ఎస్ టి సిబ్బంది ప్రిసైడింగ్ అధికారి పోలింగ్ అధికారి తదితర వివరాలు ఆన్లైన్లో పొందుపరచాలని ఆదేశించారు. ఎలక్షన్ నిర్వహణ కొరకై బ్యాలెట్ బాక్సులు సిద్ధంగా ఉంచడానికి సిబ్బందికి శిక్షణ ఇవ్వడానికి ప్రింటింగ్ ప్రెస్ లను గుర్తించాల దానికి స్థానిక సంస్థల ఎన్నికలు ఏమాత్రం అజాగ్రత్తకు తావివ్వకుండా, ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వంటి ప్రక్రియలను తక్షణమే చేపట్టి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలన్నారు. సెప్టెంబర్ 6న ఓటరు జాబితా డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వెలువరించి అభ్యంతరాలు స్వీకరించాలని, సెప్టెంబర్ 21న తుది ఓటరు జాబితాను వెలువరించాల్సి ఉంటుందని తెలిపారు. ఏవైనా మార్పులు, చేర్పులకు సంబంధించిన అభ్యర్థనలు వస్తే వాటిని పరిశీలించి ఓటరు జాబితాలో చేర్చే అధికారం కేవలం ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు మాత్రమే ఉంటుందని స్పష్టం చేశారు. పంచాయతీరాజ్ చట్టం-2018 తో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నిబంధనలపై పూర్తి అవగాహన కలిగివుండాలని, ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఉన్న ఓటరు జాబితాను గ్రామ పంచాయతీల వారీగా రూపొందించుకోవాలని, అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుండి గల్లంతు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై చర్చించాలని సూచించారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తూ,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో,పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిపించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎంపిడిఓలు తమతమ మండలాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి వాటి స్థితిగతులను పరిశీలించాలని, ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో 600 వరకు ఓటర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఓటర్ల సంఖ్య 650 దాటితే అదనపు పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. ఒక వార్డులోని ఓటరుకు మరో వార్డులో ఓటు హక్కు ఉండకుండా జాగ్రత్త వహించాలని అన్నారు.బ్యాలెట్ బాక్సులు,ఇతర ఎన్నికల సామాగ్రిని సమకూర్చుకోవాలని,ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన పోలింగ్ సిబ్బందిని గుర్తించి, వారికి శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని,ర్యాండమైజెషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలలో విధులను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా పంచాయతీ కార్యాలయాలతో పాటు మండల స్థాయిలోనూ ప్రత్యేకంగా ఎలక్షన్ సెల్‌లను నెలకొల్పి,ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించేలా చూడాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ,విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని, అలసత్వాన్ని ఉపేక్షించబోమని కమిషనర్ స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజన్ అహ్మద్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్,డీపీఓ. శ్రీనివాస్,ఎంపిడిఓలు, పంచాయతీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

## - రాష్ట్ర ఎన్నికల కమీషనర్ పార్థసారథి

మొదటి పేజీ తరువాయి..

జిల్లా ఎన్నికల అధికారులు నిశితంగా పర్యవేక్షణ జరపాలని, ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వంటి ప్రక్రియలను తక్షణమే చేపట్టి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని, సెప్టెంబర్ 6న ఓటరు జాబితా డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వెలువరించి అభ్యంతరాలు స్వీకరించాలని, క్షుణ్ణంగా పరిశీలించి తుది ఓటరు జాబితా సెప్టెంబర్ 21న విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఏవైనా మార్పులు, చేర్పులకు సంబంధించిన అభ్యర్థనలు వస్తే వాటిని పరిశీలించి ఓటరు జాబితాలో చేర్చే అధికారం కేవలం ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు మాత్రమే ఉంటుందని, ఏ చిన్న పొరపాటుకు కూడా ఆస్కారం లేకుండా స్పష్టమైన జాబితా రూపొందించాలని తెలిపారు. పంచాయతీరాజ్ చట్టం-2018 తో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నిబంధనలపై పూర్తి అవగాహన ఏర్పరచుకోవాలని, ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు క్రియాశీలక పాత్ర పోషించాలని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై చర్చించాలని, సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఎన్నికలు జరిపించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఒక వార్డులోని ఓటరుకు మరో వార్డులో ఓటు హక్కు ఉండకుండా జాగ్రత్త వహించాలని, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్ల ఓటు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలో ఉండేలా ఓటరు జాబితాను నిశితంగా పరిశీలించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ప్రతిఒక్కరు తమతమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, బ్యాలెట్ బాక్సులు, ఇతర ఎన్నికల సామాగ్రిని సమకూర్చుకోవాలని, ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన పోలింగ్ సిబ్బందిని గుర్తించి, వారికి శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని, ర్యాండమైజెషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలలో విధులను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామపంచాయతీలకు ఎన్నికలు



నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించే విధంగా చర్యలు తీసుకుంటామని, నిర్వహణలో భాగంగా అదనపు పోలింగ్ సిబ్బందిని నియమించడం జరుగుతుందని, పోలింగ్ కేంద్రాలను గుర్తించడంతో పాటు సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైన బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రి అందుబాటులో ఉండే విధంగా పర్యవేక్షిస్తామని, అధికారులు, సిబ్బందికి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ పంచాయతీల మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేసి ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి.రాములు, భూ సేకరణ ప్రత్యేక అధికారి చంద్రకళ, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### నిత్యవసర వస్తువుల ధరల నియంత్రణకు

# కేంద్రం కఠిన చర్యలు అమలు చేయాలి

## - సెప్టెంబర్ 2న చలో కలెక్టరేట్ ముందర ధర్నాను జయప్రదం చేయండి- సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్

**మందమర్రి టౌన్, ఆగస్టు 29, సూర్య మేజర్ న్యూస్.**

విపరీతంగా పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను కేంద్ర భాజపా ప్రభుత్వం నియంత్రించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. గురువారం మందమర్రి పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 11 నుండి 17 వరకు నిర్వహించాలి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ హన్మకొండలో నిర్వహించిన సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా, సెప్టెంబర్ 2నచలో కలెక్టరేట్ కార్యాలయం ముందర నిర్వహిస్తున్న ధర్నా, నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎలాంటి షరతులు లేకుండా 2లక్షల రూపాయల రుణమాఫీ చేయాలన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీకి సిద్ధంగా ఉండాలని సిపిఐ పార్టీ శ్రేణులను కోరారు. కేంద్రంలో బిజెపి మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో, కేవలం వారికి నచ్చినటువంటి రాష్ట్రాలకే ఎక్కువ బడ్జెట్ కేటాయించి,కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న రాష్ట్రాలకు బడ్జెట్ కేటాయించకపోవడం,ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే



అవుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గారాజ్, సహాయ కార్యదర్శి బియ్యపు వద్ది, నాయకులు రాయబారపు వెంకన్న, సమెందర్, రసూల్, దొంతుల రాజన్న, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో

# ఆత్మీయ సన్మానం

**మందమర్రి టౌన్, ఆగస్టు 29, సూర్య మేజర్ న్యూస్.**

లేడీస్ క్లబ్ అధ్యక్షురాలిగా సేవలందించిన సవిత మనోహర్ కు ఆత్మీయ వీడ్కోలు పలుకుతూ, నూతన లేడీస్ క్లబ్ అధ్యక్షురాలిగా



బాధ్యతలు చేపట్టిన జి స్వరూపా రాణి దేవేందర్ కు హార్దిక స్వాగతం పలుకుతూ లేడీస్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం నిర్వహించారు. మందమర్రి ఏరియాలోని ఇల్లందు క్లబ్ లో గురువారం లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో వీరిరువురిని లేడీస్ క్లబ్ సభ్యులందరూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిఎస్ లక్ష్మీ రఘుకుమార్, క్లబ్ కార్యదర్శి శ్రీవాణి, కోశాధికారి కవిత, కమిటీ సభ్యులు సుజాత, ఊర్మిళ, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.



# నిర్మల్ పోలీస్ .. మీ పోలీస్

## - వైన్స్‌లలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల ముఠాని అరెస్ట్ చేసిన నిర్మల్ పోలీసులు

**నిర్మల్ ఆగష్టు 29, సూర్య మేజర్ న్యూస్**

గత కొన్ని రోజులుగా వరుస దొంగతనాలకు పాల్పడిన దొంగలను అరెస్టు చేసినట్టు నిర్మల్ డిఎస్పి గంగారెడ్డి తెలిపారు సంచాలనాత్మకంగా దొంగతనము అయిన నిర్మల్ లో సోఫీ నగర్ లోని సాయి వైష్ణవి బార్ అండ్ రెస్టారెంట్లో దొంగతనానికి పాల్పడిన నలుగురు దొంగలను అరెస్టు చేసినట్టు నిర్మల్ డిఎస్పి గంగారెడ్డి తెలిపారు. స్థానిక వైయస్సార్ కాలనీలో నివాసముండే రాపెన్వాడ్ రఘు,ఉత్తం పాండురంగ పవర్,మక్కల,జాదవ్ దిలీప్,రాపని సోనీ అనే మిత్రులు రోజు సాయంత్రం వారి పనుల అనంతరం కలిసి మద్యం తాగేవారు.రోజు వారి కూలి పని చేసే వీళ్ళు కూలి పని వల్ల వచ్చే డబ్బులు వారు మద్యం త్రాగుటకు, జల్సాలకు,వారి కుటుంబ పోషణకు సరిపోకపోవడం వలన జల్సాలకు డబ్బులు,మద్యం కావాలంటే వైన్స్ షాపుల్లో దొంగతనం చేయాలని నిశ్చయించుకున్నారు. మొదటగా పథకం ప్రకారం స్థానిక మయూరి హోటల్ వద్ద గల శ్రీ వెంకటేశ్వర వైన్స్ ,ఖానాపూర్ రోడ్‌లోని సిరి వైన్స్‌లో దొంగతనం చేసారు.అదే ప్రకారంగా మంగళవారం అర్ధరాత్రి సోఫీ నగర్లోని సాయి వైష్ణవి బార్ అండ్ రెస్టారెంట్‌లో దొంగతనానికి వెళ్లి రెస్టారెంట్‌లో ఉన్న కెమెరాలు దానికి సంబందించిన టీవీని పగులగొట్టి, తలుపు, షట్టర్ తాళాలు కూడా రాడ్లతో పగులగొట్టి కౌంటర్‌లో ఉన్న రూ:ల 40000/ నగదు, ఒక కంప్యూటర్ మరియు కొన్ని మద్యం బాటిళ్ళు దొంగలించినారు. మరునాడు కేసు నమోదు చేసిన నిర్మల్ పట్టణ పోలీసులు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని సిసిఎస్ పోలీసుల సహకారంతో కేవలం 24 గంటల్లోనే దొంగతనం చేసి రాపెన్వాడ్ రఘు,ఉత్తం పాండురంగ పవర్,మక్కల శ్రీను,జాదవ్ దిలీప్‌లను ఎంతో కష్టపడి చాక చక్యంగా




గుర్తించి అదుపులోకి తీసుకున్నారు వారిని పట్టుకుని విచారించగా చేసిన దొంగతనాన్ని ఒప్పుకున్నారు.జల్సాలకి అలవాటు పడి దొంగ తనం చేసిన డబ్బులని జల్సాలకి ఖర్చుచేసేవారు. మిగిలిన సొత్తుని పోలీసు, వారి వద్ద నుండి రెండువేల రూపాయలు స్వాధీనపరచుకొని వారిని రిమాండ్ చేయనైనది. నిందితులలో రాపని సోనీ పరారిలో ఉన్నాడని తెలిపారు. ఈ సందర్భంగా నిర్మల్ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పోలీసు వారు ప్రజలకు తెలియజేయునది ఏమనగా ప్రతి ఒక్కరూ తమ తమ వ్యాపార సముదాయాలు నివాసాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని వాటి వల్ల నేరాలను అదుపులో చేయవచ్చని కోరారు. దొంగలు నిర్మల్ లో దొంగతనం చేయాలంటే బయపడే విదంగా జిల్లా ఎస్పీ ఆదేశాలతో పెట్రోలింగ్ వ్యవస్థని బలోపేతం చేయటం జరిగినది, జిల్లా పోలీస్ సిబ్బంది రాత్రి పగల్లు అలర్ట్ గా ఉన్నారు. దీనికి గత వారం రోజుల్లో పట్టుకున్న దొంగలే ఉదాహరణ. 24 గంటల్లోనే ఈ దొంగతనం ఛేదించి దొంగని పట్టు కోవటం లో చాక చక్యంగా వ్యవహరించిన నిర్మల్ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ ఎస్.ఐ.లు సాయి కృష్ణ,ఏం.రవి , రమేష్ నేతృత్వంలో సౌకత్ హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ తిరుపతి , గణేష్ మరియు హొమ్ గార్డ్ సతీష్‌లను జిల్లా ఎస్పీ డా.జి జానకి షర్మిలా అభినందించారు.

### విద్యార్థులకు మౌళిక సౌకర్యాలతో నాణ్యమైన విద్య
### -జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ.
### - అదనపు గదుల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్

**వాంకిడి ,ఆగస్టు 29,సూర్య మేజర్ న్యూస్.**

వాంకిడి ప్రభుత్వ పాఠశాలల్లో అన్నీ సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. గురువారం మండల కేంద్రంలో కేజీబివి పాఠశాలకు మంజూరైన అదనపు తరగతి గదుల నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)



దాసరి వేణు, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, తహశీల్దార్ రియాజ్ అలీలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ పాఠశాలలో త్రాగు నీరు, విద్యుత్, మరుగుదొడ్లు వంటి మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశాలు ఉన్నందున విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నార్లాపూర్, వాంకిడి అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. గర్భిణులు, పిల్లల సంక్షేమం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు, త్రాగు నీరు, విద్యుత్, తదితర పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత ఏఈని ఆదేశించారు. ఆయన వెంట ఎంపిడో జావిద్, కేజీబివి ఇంచార్జీ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

**ఆసుపత్రి సందర్శన...**

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు సందర్శించారు. రిజిస్టర్లు పరిశీలించి, ఇన్ పేషంట్ అవుట్ పేషంట్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబల కుండా గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని అన్నారు.

### అమ్మ ఆదర్శ పాఠశాల పనులను
## తనిఖీ చేసిన సెక్టోరియల్ అధికారి

**బోథ్ ,ఆగస్టు 29,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలంలోని కౌఠ (బి) గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ను విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి సత్యనారాయణ సందర్శించడం జరిగింది.పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు, పెండింగ్ లో ఉన్న మన ఊరు మన బడి పనులు, మధ్యాహ్న భోజన, విద్యార్థుల నమోదు తదితర అంశాలను పరిశీలించడం జరిగిందని అన్నారు.గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం విద్యార్థుల నమోదు పెరగడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పెండింగ్ పనుల విషయమై సంభందిత ఇంజనీర్లు జిల్లా పాలనాధికారి దృష్టికి తీసుకెళ్ళి సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలకు పెయింటింగ్ బిల్లు లు, విద్యార్థుల ఫర్నీచర్ ఇతర ఫర్నీచర్ త్వరలో సరఫరా జరిగేలా చూస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి.సి.ఎస్. డి.ఆర్.పి. శ్రీపాద్, ప్రధానోపాధ్యాయులు షశిధర్ రెడ్డి, గంగయ్య, ఉపాధ్యయులు సుదర్శన్ గౌడ్, నవనీత్, తదితరుల ఉన్నారు.



### భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమంను
## విజయవంతం చేయాలి

**బోథ్, ఆగష్టు 29,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రంలో గురువారం బీజేపీ మండల సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు మాధవ్ రావ్ ఆంటే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి పోలింగ్ బూత్ లవారీగా ఇంచార్జీలను నియమించాలని,తీర్మానం చేయడం జరిగింది.నియమించిన ఇంచార్జీలు తమకు కేటాయించిన పోలింగ్ బూత్ కు వెళ్లి ఈనెల 31 వ తేదీన అనగా శనివారం రోజున



పోలింగ్ బూత్ సభ్యత్వ నమోదు కార్యక్రమ సమావేశాన్ని నిర్వహించాలని,అనంతరం వచ్చే నెల 5వ తేదీ నుండి ఇంచార్జీలు, పోలింగ్ బూత్ అధ్యక్షులు ,పోలింగ్ బూత్ పరిధిలో గల బీజేపీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా సమిష్టిగా ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని . ప్రతీ పోలింగ్ బూత్ పరిధిలో 250 సభ్యత్వాలను చేయాలనే లక్ష్యాన్ని పార్టీ నిర్దేశించడం జరిగిందని అన్నారు. కావున మండలంలోని ప్రతీ ఒక్క నాయకుడు, ప్రతీ ఒక్క కార్యకర్త, బీజేపీ అభిమానులు తప్పకుండా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు జిల్లా ఉపాధ్యక్షులు మాధవ్ రావ్ ఆంటే, అసెంబ్లీ కన్వీనర్ బాబా రావు పటేల్ ,బోథ్ మండల కన్వీనర్ బోరే రవీందర్,మాజీ అధ్యక్షులు శుభాష్ సూర్య, బారే బోజన్న,రోహిత్,మనల శేఖర్,తూము సూర్యం, జగదిరావ్, విజయ్, మడి నారాయణ, లవకుశ,ప్రవీణ్,నల్లగంగయ పాల్గొన్నారు.

### యూడైస్ ప్లస్‌లో
## వివరాలు పక్కగా నమోదు చేయాలి

**నిర్మల్ ఆగష్టు 29, సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని మండల విద్యాధికారులు, మండల నోడల్ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్లు, సిసిఓలు మరియు సిఆర్పి లకు, కొండాపూర్ లోని సెయింట్ థామస్ ఉన్నత పాఠశాలలో యూ డైస్ ప్లస్ పోర్టల్లో వివరాల నమోదుపై జరిగిన ఒకరోజు ఓరియంటేషన్ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి డా.ఏ.రవీందర్ రెడ్డి హాజరై, యుడైస్ పోర్టల్లో పాఠశాల వివరాలు, సౌకర్యాలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు మొదలగు అన్ని వివరాలు సెప్టెంబర్ 15 వ తేదీ లోపు పక్కగా నమోదు చేయాలని తెలియజేశారు.అన్నీ పాఠశాలల ప్రగతికి యూడైస్ ప్లస్ లోని వివరాలు ఆధారమని, షెడ్యూల్ ప్రకారం వాటిని జాగ్రత్తగా, ఖచ్చితమైన, సరైన వివరాలను నమోదు చేయాలని సూచించారు. యూ డైస్ ప్లస్ పోర్టల్ నుండి పాఠశాలల డిసిఎఫ్ (డేటా క్యాప్చర్ ఫార్మాట్) లను డౌన్లోడ్ చేసుకొని, వివరాలను సరిచూసుకొని, ఏవైనా మార్పులు ఉంటే సరిచేసి, సరి చేసిన డీసిఎఫ్ లను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయునికి అందించాలని, వారు తమ పరిధిలోని అన్ని పాఠశాలల డిసిఎఫ్ వివరాలను, సరిచూసి, సంతకం చేసి, మండల విద్యాధికారికి అందించాలన్నారు. అలాగే మండల విద్యాధికారి తమ మండల పరిధిలోని అన్ని పాఠశాలలనుండి 25% పాఠశాలలను ఎంపిక చేసుకొని,ఆ పాఠశాలల నమోదు వివరాలు సరి చూసి, సంతకం చేసి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అందించాలన్నారు. ప్రధానోపాధ్యాయులు అందరూ ప్రతిరోజు విద్యార్థుల ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ మరియు ఎండిఎం అటెండెన్స్ తదితర వివరాలను ఉదయం 12 గం ల లోపు నమోదు చేయాలని సూచించారు. ఒకరోజు శిక్షణలో భాగంగా యూడైస్ ప్లస్ పోర్టల్లో పాఠశాలల వివరాలు, వసతుల వివరాలు, విద్యార్థుల మరియు ఉపాధ్యాయుల వివరాలు ఎలా నమోదు చేయాలి, ఎలా సవరించాలి అని తెలియజేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విలీన విద్య సమన్వయకర్త ఎన్. ప్రవీణ్ కుమార్, ఏ ఎస్ సి లింబాద్రి, మండల విద్యాధికారులు, మండల నోడల్ అధికారులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, డి యస్ ఓ వినోద్ కుమార్, టి పి లింగన్న, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, సిసిఓలు మరియు సిఆర్పిలు పాల్గొన్నారు.

### కడెం ప్రాజెక్టును
## సందర్శించిన సుంకేట అన్వేష్ రెడ్డి

**కడెం,ఆగస్టు 29,సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర సీడ్స్ డవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి గురువారం రోజున కడెం ప్రాజెక్టు నీ ఆ సంస్థ అధికారులతో కలిసి సందర్శించారు. ప్రాజెక్టు కి సంబంధించిన వివరాలు సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు మధ్యలోకి బోటు లో స్థానికులు, సిబ్బందితో కలిసి ప్రయాణించి, ప్రాజెక్టు అందాలను తిలకించారు. ఆయన వెంట ఆ సంస్థ ప్రొడక్షన్ మేనేజర్ సంధ్యారాణి, మార్కెటింగ్ మేనేజర్ ఆదినారాయణ రెడ్డి, క్వాలిటీ



కంట్రోల్ మేనేజర్ వినయ్, నిర్మల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ వర్మ మరియు మల్లేశం, స్థానికులు తదితరులు ఉన్నారు.

### కుబీర్ కేజీబీవీ పాఠశాలకు వంట పాత్రల విరాళం

**కుబీర్,ఆగస్ట్ 29,సూర్య మేజర్ న్యూస్**

సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జులై 16వ తేదీన కుబీర్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించి అక్కడ నెలకొని ఉన్న పలు సమస్యలను ప్రిన్సిపాల్ శ్రీవాణి నీ అడిగి తెలుసుకోగా,విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉందని,వండడానికి పాత్రలు చాలా చిన్నగా ఉన్నవని తెలియజేయడం జరిగింది.ఇట్టి విషయాన్ని సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ముధోల్ నియోజకవర్గ డైరెక్టర్ డాక్టర్ సాప పండరి తెలుసుకొని, గ్రామంలోని రెడ్డిశెట్టి సంతోష్ సేటు కు తెలియజేయగా ఆయన స్పందించి పాఠశాలకు వంట పాత్రను విరాళంగా ఇవ్వడం జరిగింది.మంగళవారం రోజున సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ముధోల్ నియోజకవర్గం డైరెక్టర్ డాక్టర్ సాప పండరి ఆధ్వర్యంలో నాయకులు కందూర్ కనకయ్య,ప్రిన్సిపాల్ వాణి కి విద్యార్థులకు సరిపడా వంట పాత్రలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు




రజిత,మంజుల యువకులు శివాయి ముత్యం,వడ్ల విట్టల్,వీరలింగం, రాజ్పుత్ సచిన్,ధనగారి సాయి చరణ్, బాలికలు, ఉపాధ్యాయేతర బృందం పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే జయంతి సందర్భంగా
## విద్యార్థులకు పండ్ల పంపిణీ

**భైంసా రూరల్,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ జన్మదినం సందర్భంగా భైంసాలోని దేగాం గ్రామంలో బుధవారం బీజేపీ జిల్లా సభ్యత్వ నమోదు కోఆర్డినేటర్ సుష్మ రెడ్డి ఆధ్వర్యంలో వివేకానంద ఆవాసంలో అనాధ చిన్నారులకు పండ్ల పంపిణీ చేశారు. అదేవిధంగా 20 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చంద్రకాంత్ పటేల్, గంగాధర్, లింగన్న, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## ముధోల్ నియోజకవర్గానికి హైడ్రా రప్పించి చెరువులు, భూకబ్జాలు రక్షించాలని భైంసా ఆర్డీఓకి వినతి పత్రం

**భైంసా టౌన్,ఆగస్ట్ 29,సూర్య మేజర్ న్యూస్**

హైడ్రా ద్వారా హైదరాబాద్ పట్టణంలోని చెరువులు, భూ కబ్జాలు



చేసి నిర్మించిన మహా భవనాలను కూల్చివేసి తిరిగి చెరువులను ప్రభుత్వ భూములను ప్రభుత్వానికి చెల్లే విధంగా చేస్తున్న సందర్భంగా ముధోల్ నియోజకవర్గంలో కూడా చెరువులు, భూ కబ్జాలు జరిగిన చోట ప్రభుత్వము హైడ్రా ద్వారా గుర్తించి,చెరువులను తిరిగి పునరుజ్జీవం పోయాలని, గ్రామాలలో భూగర్భ జలాలు పెరగాలంటే చెరువులు అనేవి మళ్లీ రక్షించుకోవాలని,ప్రజలకు నీరే ప్రధానమని గుర్తించి అధికారులు హైడ్రా ముధోల్ నియోజకవర్గానికి రప్పించాలని సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నిర్మల్ జిల్లా డైరెక్టర్ దత్తు సింగ్, ముధోల్ నియోజకవర్గ డైరెక్టర్ డాక్టర్ సాప పండరి, ముధోల్ నియోజకవర్గ వైస్ చైర్మన్ వాల్మీక్ పెంటాజీ, కుంటాల మండల చైర్మన్ సాయి సూర్య వంశీ, లోకేశ్వరం మండల వైస్ చైర్మన్ జోగ్దండే వికాస్,కుబీర్ మండల వైస్ చైర్మన్ గాంధారి సాయినాథ్ మంగళవారం భైంసా ఆర్డీఓకు వినతి పత్రము అందించడం జరిగింది.

## అగ్ని ప్రమాదాల నివారణ పై విద్యార్థులకు అవగాహన

**జన్నారం, ఆగస్టు 29, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండల కేంద్రంలోని కలమడుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం రోజున విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై ఫైర్ అధికారి శ్రీనివాస్ అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాల సమయంలో ఎలా వ్యవహరించాలో విద్యార్థులకు వివరించారు. ప్రమాదాలు జరిగినప్పుడు హడావుడి పడకుండా,



నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అగ్నిప్రమాదం జరిగినప్పుడు అందుబాటులో ఉన్న పరికరాలను ఎలా వినియోగించాలో విద్యార్థులచే స్వయంగా డ్రిల్ చేయించారు. అలాగే అగ్నిని నియంత్రించడం, తమను తాము కాపాడుకోవడంతో పాటు, ఇతరులను రక్షించడంపై మాక్‌డ్రిల్ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రాజమౌళి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో గ్రామస్తులకు ఉచితంగా షుగర్,బీపీ పరీక్షలు

**భైంసా రూరల్,ఆగస్ట్ 28,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం చింతలబోరి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గురుకృపా ఒకేషనల్ కళాశాల విద్యార్థులు గ్రామ




ఆరోగ్య దినోత్సవం పేరుతో గ్రామస్తులకు ఉచిత బిపి,షుగర్ పరీక్షలు,ఔషధ మొక్కల పరిచయం మరియు వితరణ,వివిధ దీర్ఘకాలిక వ్యాధులను నయం చేసే యోగా పద్ధతుల గురించి గ్రామస్తులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్,ఆర్ఎంపి వైద్యులు సాయినాథ్,గురుకృపా ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపల్ సాయినాథ్,గ్రామస్తులు నరేష్, కళాశాల విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

### ముధోల్ ఎమ్మెల్యేకు

## శుభాకాంక్షలు తెలిపిన ఆర్ఎంపీలు

**భైంసా టౌన్,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పుట్టినరోజు సందర్భంగా



భైంసా డివిజన్ తరపున ఆర్ఎంపి,పిఎంపి అసోసియేషన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించి బొకేను అందజేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మోహన్,ముధోల్ అధ్యక్షులు చాత రాజు దుర్గాప్రసాద్,అర్జున్,డివిజన్ నాయకులు కపిల్,శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### భైంసా ఫుడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో

# అనాథలకు అన్నదానం

**లోకేశ్వరం,ఆగస్టు 29,సూర్య మేజర్ న్యూస్**

భైంసా ఫుడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలంలో వివిధ ప్రదేశాలలో నివసిస్తున్న అనాథలకు,నిరుపేదలకు,యాచకులకు దాదాపు 80 మందికి భైంసా ఫుడ్ బ్యాంక్ చైర్మన్ యం. ఆంజనేయులు అన్నదానం చేసి ఆకలి



తీర్చడం జరిగింది.ఈ సందర్భంగా అలుపెరగకుండా ఆకలితో అలమటించే అనాథలకు,అభాగ్యులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఆంజనేయులను మండల వాసులు అభినందిస్తున్నారు.

### ప్రభుత్వ పాఠశాలలో


## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

**సోన్,ఆగస్ట్ 29,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా సోన్ మండలంలోని సిద్దులకుంట ఉన్నత పాఠశాలలో గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా జరిపారు.కార్యక్రమంలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ తెలుగు భాషకు ఆయన చేసిన సేవను కొనియాడుతూ తెలుగు భాష గొప్పతనాన్ని వివరించారు.అనంతరం విద్యార్థులు ఉపన్యాసాలు,కవితలు,పద్యాలు వినిపించారు.తెలుగు గొప్పదనం పాటపై నృత్యం చేసి అలరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హరీష్ రెడ్డి, తెలుగు ఉపాధ్యాయులు కదారి దశరథ్,చంద్రశేఖర్ రావు,చంద్రశేఖర్ రెడ్డి,టి.నరేందర్,బి.నరేందర్,భూమా రెడ్డి,ముస్తుజా ఖాన్,విద్యార్థులు పాల్గొన్నారు.



## నేషనల్ అచీవర్స్ అవార్డు గ్రహీతకు వైద్యుని సన్మానం



**కుబీర్,**

**సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ గ్రామంలోని ఆధ్య హాస్పిటల్ డాక్టర్ పెండేకర్ సంతోష్ కుమార్ ఇటీవలే విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి చంద్రకుమార్ చేతుల మీదుగా "నేషనల్ అచీవర్స్ అవార్డు"అందుకున్న సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ముధోల్ నియోజకవర్గం డైరెక్టర్ డాక్టర్ సాప పండరీని శాలువాతో సన్మానించడం జరిగింది.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

**జన్నారం, ఆగస్టు 29, సూర్య మేజర్ న్యూస్:**

జన్నారం మండల కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి పాఠశాలలో గురువారం రోజున జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ క్రీడా దినోత్సవ సందర్భంగా మండలంలోని కిష్టాపూర్ కేజిబివి పాఠశాలలో వ్యాయమ



ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న సునీత ను పొనకల్ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, లయన్స్ క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ మాట్లాడుతూ భారత హాకీ మాంత్రికుడు దివంగత మేజర్ ధ్యాన్ చంద్ గౌరవార్థం ఆయన జన్మదినమైన ఆగస్టు 29 న భారతదేశంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకుంటారని అన్నారు. కార్యక్రమంలో పొనకల్ మాజీ సర్పంచ్, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ ట్రెజరర్ లయన్ జక్కు భూమేష్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు కస్తూరి సతీష్ కుమార్, ట్రెజరర్ సందీప్ కుమార్, దోమల కృష్ణవేణి, సంగీత విద్యార్థులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కోసం ఇంటింటి సర్వే

**జన్నారం, ఆగస్టు 29, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండు లక్షల రుణమాఫీకి అర్హత ఉండి వివిధ కారణాలతో రుణమాఫీ పొందని వారికోసం ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని గురువారం రోజున జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామంలో మండల వ్యవసాయ అధికారిని సంగీత, ఏఈవో అక్రముల్లా ఖాన్ లు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రుణమాఫీకి అర్హత కలిగి ఉండి రేషన్ కార్డు లేని రైతుల వివరాలను సేకరించి, వారి ఫోటో తీసుకొని యాప్ లో అప్లోడ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు సక్రు నాయక్, కలిరాం నాయక్, రమేష్, మహమూద్, సత్తన్న తదితరులు పాల్గొన్నారు.



### విద్యార్థులకు మెనూ ప్రకారం

## పౌష్టిక ఆహారం అందించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు

**ఆసిఫాబాద్ ప్రతినిధి, 29 ఆగస్టు, సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని,



ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు అన్నారు. గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండల కేంద్రంలోని పి.టి.జి. బాలుర పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు ఆకస్మికంగా సందర్శించి పరిసరాలు, రిజిస్టర్లు, విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పూర్తి స్థాయి సదుపాయాలతో నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని ప్రభుత్వ పాఠశాలలలో అభివృద్ధి, మరమ్మత్తు పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పాఠశాల తరగతి గదులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తిని నివారించేందుకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను




పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. త్రాగునీరు, ఆహారం విషయంలో జాగ్రత్తలు పాటించాలని, ఆహారం తినే ముందు చేతులను తప్పనిసరిగా శుభ్రపరచుకునేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఆల్ఫోర్స్ పాఠశాలలో ఘనంగా క్రీడా దినోత్సవం.

**మంచిర్యాల టౌన్, ఆగష్టు 29,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్‌లో గల ఆల్ఫోర్స్ పాఠశాల లో ఘనంగా క్రీడా దినోత్సవం వేడుకలు జరిగాయి. హాకీ ఆటగాడు ధ్యాన్ చంద్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. పాఠశాలలో పిల్లలు కబడ్డీ,ఖో,పరుగు పందం, చదరంగం,మొదలైన ఆటలలో ఉత్సాహంగా పాలుగొని వారి ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,వైస్ ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాలుగోన్నారు.





### నిబంధనలు కు విరుద్ధమగా ఉన్న

## వాహనాలకు స్పెషల్ డ్రైవ్

### - పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్

**మంచిర్యాల టౌన్, ఆగష్టు 29,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జోన్ పరిదిలో సెప్టెంబర్ 3 నుండి ప్రతి రోజు



స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నిబంధనలకు విరుద్ధమగా,ట్రాఫిక్ నిబంధనలను ఉల్లఘించిన వారికీ జరిమానాలు విదిస్తూ,వాహనాలు సిజ్ చేస్తామని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ తెలిపారు. అర్హత లేని వాహనాలపై ఉండే ప్రెస్,ఆర్మీ, పోలీస్,ఇతర శాఖల స్టిక్కర్ల ఉంటే తొలగించాలని,వాహనాలకు నంబర్ ప్లేట్స్ ప్రభుత్వం నిర్దేశించిన విదంగా ఉండాలని,వాహనాలకు బ్లాక్ ఫిలిమ్‌లు తొలగించాలని,వాహనాలకు సంబంధించి సరైన ధ్రువ పత్రాలు కలిగి ఉండాలని,ద్విచక్రవాహనదారులు కంపని నుండి వచ్చిన సైలెన్సర్ కాకుండా మాడిఫై చేస్తే, వాటిని సెప్టెంబర్ 02వ తేది లోపు తొలగించాలని,వాహనదారులకు ముందస్తూ సమాచారం ఇవ్వడం జరుగుతుందని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ రత్నాపురం ప్రకాష్, పోలీస్ సిబంది, తదితరులు, పాలుగోన్నారు.

### గిర్నూర్ లో నూతన గ్రామ కమిటీ(విడిసి)ఎన్నిక

**బజార్ హత్నూర్, ఆగష్టు 29,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని గిర్నూర్ గ్రామంలో గురువారం ఉదయం గ్రామస్థులు అందరూ రామ మందిరం వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామస్థుల సమక్షంలో నూతన గ్రామ కమిటీ (విడిసి) ఎన్నిక కావడం జరిగింది. అధ్యక్షులుగా కత్తులపూర్



మహేందర్,ఉపాధ్యక్షులుగా లక్కం లింగయ్య,కోశాధికారులుగా దిలీప్,రెండ్ల రాజులను నియమించడం జరిగింది. గ్రామ కమిటీ సలహాదారులుగా మేకల నవీన్, గొల్లనాగు నర్సయ్య, లింగంపెల్లి గంగయ్య, గొల్లనాగు రాములు, జిట్టి రమేష్,దేశెట్టి నగేష్,మగ్రి సుధాకర్,కోడి నారాయణ,మల్లెపూల నారాయణ, అడ్ప ఈశ్వర్,కలమడుగు రాజేందర్,మోచేతుల సాయిరాం,మూణేశ్వర్ సతీష్,మేకల దేవేందర్,రేఖ సతీష్, శ్రీగద్దె జైపాల్, లక్కం నారాయణ,దొనకొండ గణేష్, లక్కం గణపతి, తరడపు లక్ష్మి నారాయణ,రేండ్ల నగేష్ లను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షులు మహేందర్ మాట్లాడుతూ గ్రామంలో జరిగే ప్రతి పనిలో ప్రజలకు ఉపయోగపడే పనిలో గాని,దైవ కార్యలలో గాని ప్రజలతో మమేకమై గ్రామ అభివృద్ధికి తొడపడతమని,గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడుపుతామని అన్నారు. ఈ కార్య క్రమంలో గ్రామస్తులు, యువకులు,అందరు పాల్గొన్నారు.

### వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ అప్పారావ్

**బజార్ హత్నూర్, ఆగష్టు 29,సూర్య మేజర్ న్యూస్**





బజార్ హత్నూర్ మండలంలోని కడెం బ్రిడ్జి వద్ద గురువారం సాయంత్రం పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్,త్రిబుల్ రైడింగ్,అలాగే వాహనాల దృవపత్రాలను పరిశీలించారు. మద్యం సేవించి వాహనాలను నడిపితే గాని,వాహనాల దృవ పత్రాలు సరిగ్గా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని ఇస్తే వాహన యజమాని పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. తనిఖీలో ఎస్ఐ అప్పారావ్, హెడ్ కానిస్టేబుల్ మోహన్,హొూమ్ గార్డ్‌లు ఉన్నారు.

### ఘనంగా తెలుగు భాష దినోత్సవ వేడుకలు

### - తెలుగు లెక్చరర్‌కు సన్మానం

**వాంకిడి ,ఆగస్టు 29,సూర్య మేజర్ న్యూస్.**

వాంకిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం తెలుగు భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ




సందర్భంగా కళాశాల తెలుగు లెక్చరర్ ఏ. తిరుపతిని శాలువలతో సన్మానించారు. అనంతరం కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ యం.చంద్రయ్య మాట్లాడుతు గిడుగు రామమూర్తి పంతులు వ్యవహారిక భాషాధ్యామ పితామహుడుగా కీర్తి గడించారని, ఆయన జన్మదినం ఆగష్టు 29వ తేదీని తెలుగు భాష దినోత్సవంగా జరుసుకోవడం జరుగుతుందని తెలిపారు. బడి పలుకుల భాష కాదు, పలుకుబడుల భాష కావాలని ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిన గొప్ప భాషాభిమాని అని కోనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపన్యాసకులు తిరుపతి, సురేందర్కుమార్, సంతోష్ రాజమౌళి, కిరణ్ కుమార్, సత్యం, సంతోష్, శ్రీకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఉన్నత పాఠశాల

## పూర్వ విద్యార్థులఅభివృద్ధి కమిటీ ఎన్నిక

**గుడిహత్నూర్,ఆగస్టు29,మేజర్ సూర్య న్యూస్:**

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల గుడిహత్నూర్(1990 బ్యాచ్ నుండి 2023 వరకు )పూర్వ విద్యార్థులు కమిటీని నిర్వహించారు కమిటీ గౌరవ అధ్యక్షులు




లోఖండే అంకుష్, అధ్యక్షుడు పతంగేబ్రహ్మానంద్, ప్రధాన కార్యదర్శిగా పవార్ రవీందర్, ఉపాధ్యక్షుడు జోందళే అజయ్, దోమకొండ సుధాకర్, సుభాష్ చంద్రకాంత్, కార్యదర్శులుఎండి ఇస్మాయిల్, నీలకంఠ్అప్పా తెలంగే మాధవ్, మటపతి గజానంద్, కోశాధికారి లాందాడే కేశవ్, మీడియా సలహాదారులు నాగుల సతీష్, బండారి రవీందర్, సభ్యులను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్ మాట్లాడుతూ మేము చదువుకున్న పాఠశాలను అందరం కలిసి విరాళాలు సేకరించి పాఠశాలను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం 30 ఆగస్టు 2024

## యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**కాగజ్ నగర్ , ఆగస్ట్29, సూర్య మేజర్ న్యూస్:**
పట్టణంలోని న్యూ మారుతి నగర్‌లో యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌కు గురువారం సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.25 లక్షల అంచనాతో నిర్మించనున్న ఈ క్లినిక్ వలన కాగజ్



నగర్ పట్టణంలో ఉన్న కుక్కల బెడద నుంచి ఉపశమనం పొందవచ్చని తెలిపారు. కుక్కలకు ఈ క్లినిక్‌లో స్టెరిలైజేషన్ నిర్వహించి వదిలేస్తారని,దాని వలన కుక్కల సంతతి పెంపు కాకుండా అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షాహిన్ సుల్తానా, కమిషనర్ అంజయ్య,స్థానిక కౌన్సిలర్లు, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు సిందం శ్రీనివాస్, దెబ్బటి శ్రీనివాస్, ముత్తు అశోక్ పాల్గొన్నారు.

## సాయికుంటా చెరువు శిఖం భూమిని కాపాడాలి -విద్యార్థి సంఘ నాయకులు.

**మంచిర్యాల టౌన్, ఆగష్టు 29,సూర్య మేజర్ న్యూస్:**
మంచిర్యాల పట్టణం లోని సాయికుంటా చెరువు శిఖం భూమిని కబ్జా కాకుండా కాపాడాలని పట్టణ మున్సిపల్ కమీషనర్ మారుతీ



ప్రసాద్ కువిద్యార్థి సంఘ నాయకులు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రియల్ వ్యాపారులు స్థానిక రెవెన్యూ ఇరిగేషన్ అధికారుల సహకారంతో పట్టణంలో ఉన్నటువంటి చెరువులను కబ్జాలు చేస్తూ అక్రమ వెంచర్లు వేస్తున్నారు.మంచిర్యాల మున్సిపాలిటీ పాలకవర్గం ప్రతిపాదించిన సాయికుంట చెరువు సుందరీకరణ పనుల్లో భాగంగా చెరువు యొక్క పూర్వపుహద్దులను వదిలి కరకట్టలు వేయడం వల్ల,రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కొందరు అధికారులకు వరంగా మారిందిఅని.సాయికుంట చెరువు విషయం పై గతంలో రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు ఎఫ్. టి. ఎల్ ఏర్పాటు చేసి శిఖం భూమిని వదిలేసారు.దాంతో అక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారులు,ఓ కౌన్సిలర్ శిఖం భూమిని కబ్జా చేసి జోరుగా వెంచర్లు వేసి అక్రమ వ్యాపారాలు చేసారు.కావున విచారణ చేసి కబ్జాకు పాల్పడిన వారి పై చర్యలు తీసుకోని,చెరువు శిఖం భూమిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమం లో షేక్ సల్మాన్ పాషా,జుమ్మిడి గోపాల్,పురేళ్ల సతీష్,రేగుంట క్రాంతికుమార్, తదితరులు,పాలుగొన్నారు.

## నైట్ వాచ్ ఉమెన్ పోస్టుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల మెరిట్ జాబితా

**గుడిహత్నూర్:ఆగస్ట్,29 మేజర్ సూర్య న్యూస్,**
మండలంలోని తోషం కేజీబీవీ పాఠశాలలో ఖాళీగా ఉన్న నైట్ వాచ్ ఉమెన్ పోస్టుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ఎంపిక కోసం మెరిట్ జాబితా గురువారం ప్రకటించడం జరిగిందని ఎంఈఓ ఆర్ నారాయణ తెలిపారు ఈ మెరిట్ జాబితా స్థానిక ఎమ్మార్వో,తహసీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల్లో ప్రదర్శించడం జరిగిందని తెలిపారు ఏమైనా అభ్యంతరాలు ఉంటే శుక్రవారం సాయంత్రం ఐదు గంటల లోపు ఎమ్మార్వో కార్యాలయంలో ఎంఈఓ తెలుపవలన్నారు తగిన ఆధారాలతో ఏంఈఓ ను సంప్రదించాలన్నారు.

## పదవులు శాశ్వతం కాదు ప్రజలకు సేవే నా లక్ష్యం ... దేవాపుర్ మాజీ సర్పంచ్

**తలమడుగు, ఆగష్టు 29, సూర్య మేజర్ న్యూస్:**
సేవ చేయడానికి పదవులు అక్కర్లేదు మనం చేసేది ప్రజలకు ఉపయోగపడితే అదే సంతోషమని దేవాపూర్ మాజీ సర్పంచ్ ఫాతిమా అబ్దుల్లా అన్నారు. దేవాపూర్ ఎక్స్ రోడ్ సమీపంలో గుంతల మయంగా మారి ప్రయాణికులకు వాహనాలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని గ్రహించి దేవాపూర్ మాజీ సర్పంచ్ ఫాతిమా





అబ్దుల్లా దేవాపూర్ గ్రామానికే కాదు మరెన్నో గ్రామాలు ఆ రోడ్డు గుండానే వెళ్తుంటాయి వాటన్నిటిని దృష్టిలో పెట్టుకొని గుంతలు పూడ్చడమే లక్ష్యంగా మంగళవారం రోజు మొరంతో గుంతలను పూడ్చి వేయించారు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారడంతో మాజీ సర్పంచ్ ఫాతిమా అబ్దుల్లా వాహనాలకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేసినందుకు పలువురు సోషల్ మీడియాలలో స్థానికులు నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు సర్పంచ్ పదవి కాల పరిమితమైపోయిన పదవులు శాశ్వతం కాదు సేవలు మాత్రమే శాశ్వతమని నిరూపిస్తూ ఇలాంటి సేవలు మరెన్నో చేయాలంటూ ఆయనను సోషల్ మీడియాలో అభినందిస్తూ ప్రశంసల వర్షం కురిపించారు.

## అక్రమ నిర్మాణాన్ని వెంటనే తొలగించాలి

**కాగజ్ నగర్, ఆగస్ట్ 29, సూర్య మేజర్ న్యూస్:**
కాగజ్‌నగర్ మండలం వంజరి గ్రామానికి వెళ్ళే దారిలో ప్రధాన రోడ్డుపై గల ఓ ప్లాట్ లో(69/1/1) ఇటీవల అక్రమంగా నిర్మించిన దుకాణాముసు తొలగించాలని కోరుతూ. యజమాని నగునూరి శ్రీనివాస్ జిల్లా కలెక్టర్‌కు, గ్రామపంచాయతిలో ఫిర్యాదు చేసిన విషయంతెలిసిందే. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు షాపు యజమానికి గ్రామపంచాయతి నుండి పలుమార్లు నోటీసుకు జారీ చేసినా సదరు యజమాని షాపును తొలగించకుండా ప్లాట్ యజమానులపై దురుసుగా ప్రవర్తిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఈ విషయమై గురువారం ఎక్స్ సర్వీస్మెన్, హుమెన్ రైట్ ప్రొటక్షన్ సభ్యులు శివకుమార్ అట్టి అక్రమ నిర్మాణం వద్ద పత్రికా సమావేశం నిర్వహించారు. రేపటి వరకు షాపును తొలగించని పక్షంలో తామే అట్టి దుకాణంను తొలగిస్తామని అన్నారు. అట్టి దుకాణంలో బెల్ట్ షాప్ కూడా నిర్వహిస్తున్నారని రూరల్ పోలీస్ స్టేషన్ సమీపంలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్నా అధికారులు చూసి చూడనట్టు వదిలేయడం వెనుక కారణం ఏంటని ప్రశ్నించారు. సీఐ స్వయంగా తణిఖీ చేయగా మద్యం సీసాలు లభ్యం అయ్యాయని, అయినా వీరిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమని అన్నారు. వెంటనే అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం రూరల్ ఎస్ఐ మహేందర్ ను కలిసి తమకు బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు.



## ఘనంగా నందు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి వేడుకలు

**తలమడుగు, ఆగష్టు 29, సూర్య మేజర్ న్యూస్:**
ప్రతి ఒక్క విద్యార్థి నందు మేజర్ ధ్యాన్ చంద్ అడుగుజాడల్లో నడవాలని హెచ్ఎం కొమ్ము జ్యోతి అన్నారు. తలమడుగు మండలంలోని కజ్జర్ల ప్రాథమిక పాఠశాలలో నందు మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడ దినోత్సవం



సందర్భంగా వారి చిత్రపటానికి పుష్పాలు అర్పించి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కొమ్ము జ్యోతి,ఉపాధ్యాయులు శంకర్,మీనాక్షి,శ్రీలత విద్యార్థులు తదితరులున్నారు.

## జాతీయ క్రీడా దినోత్సవం వేడులు



**జైనూర్ ఆగస్టు29 సూర్య మేజర్ న్యూస్**
ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల బాలికల కోహినూర్ కే జాతీయ క్రీడా దినోత్సవం రోజున ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు చేసి జాతీయ క్రీడా దినోత్సవం ప్రాముఖ్యత గురించి తెలియపరిచిన ఉపాధ్యాయులు.అనంతరం వ్యాయామ ఉపాధ్యాయులైన కనక వెంకటేశ్వర్ రావ్,లక్ష్మన్,పీడీ సన్మానించిన పాఠశాల బృంద సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న. ఉపాధ్యాయులు అరుణ్, భాగ్యలక్ష్మి, పుల్ సింగ్,లక్ష్మన్,అరవింద్, శశికళ, లాహు, తదితరులు సిబ్బంది పాలుగోన్నారు.

## జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శిగా పెంటపర్తి ఊశన్న

**తలమడుగు, ఆగష్టు 29, సూర్య మేజర్ న్యూస్:**
సమాజ అభివృద్ధికి నా జ్ఞానాన్ని విజ్ఞానంగా పంచడానికి అన్ని విధాల నేను కృషి చేస్తానని జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి పెంటపర్తి ఊశన్న అన్నారు. అదిలాబాద్ జిల్లా కేంద్రంలో జన విజ్ఞాన వేదిక నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అందులో విద్యార్థులకు ప్రజలకు సమాజానికి ఎన్నో



సేవలు అందిస్తూ ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న పెంటపర్తి ఊశన్న ను జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ కార్యదర్శి నూతుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి పెంటపర్తి ఊశన్న మాట్లాడుతూ సైన్స్ సర్వాంతర్యామి, సైన్స్ లేకుండా ప్రపంచాన్ని ఊహించడం కష్టం, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో మనం ఊహించనంత అభివృద్ధి సాధించడం జరుగుతున్నది. దీనికి ధీటుగా మూఢ విశ్వాసాలు వికృత రూపంలో శాస్త్ర, సాంకేతిక రంగాలకు గుదిబండగా మారుతుంది. ఇది దేశ పురోభివృద్ధి అవరోధంగా మారి అడ్డు తగులుతుంది. ఏది వాస్తవమో, మరేది అవాస్తవమో విజ్ఞతతో ఆలోచించాలి అని అన్నారు. పెంటపర్తి ఊశన్న ప్రధాన కార్యదర్శిగా కావడంతో పిఆర్టియు తెలంగాణ, యస్ జి టి యూనియన్, ఫిట్ ఇండియా ఫౌండేషన్, వాకింగ్ టీం, స్నేహితులు, కుటుంబ సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ శాలువాలతో సత్కరించి మహనీయుల పుస్తకాలను అందజేసి సమాజానికి మరింత సేవలందించాలని స్నేహితులు కోరారు.

గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ

# పకడ్బందీగా చేపట్టాలి

**- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి**

**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించే విధంగా జిల్లా ఎన్నికల అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరూ తమ వివరాలను జాబితాలో నమోదు చేసుకునే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు అందించాలని, ఎన్నికలలో విధులు నిర్వహించేందుకు సరిపడా సిబ్బంది నియామక ప్రక్రియకు అవసరమైన వివరాలు సేకరించాలని తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికలకు సరిపడా బ్యాలెట్ బాక్స్ లో లభ్యతను పరిశీలించి అవసరమైన మేరకు ప్రతిపాదనలు పంపించాలని తెలిపారు.

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్, కాగజ్ నగర్ రాజస్వ మండల అధికారులు లోకేశ్వర్ రావు, కాసబోయిన సురేష్, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 335 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఎలాంటి తప్పులు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించే విధంగా చర్యలు తీసుకుంటామని, సెప్టెంబర్ 6వ తేదీన గ్రామాలలో ప్రకటించడం జరుగుతుందని, ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలో 3 విడతలుగా ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిర్వహణలో భాగంగా 20 శాతం అదనంగా పోలింగ్ సిబ్బందిని నియమించడం జరుగుతుందని, పోలింగ్ కేంద్రాలను గుర్తించడంతో పాటు సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైన బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రి అందుబాటులో ఉండే విధంగా పర్యవేక్షిస్తామని, స్టేజ్ 1, 2 అధికారులకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీల మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేసి ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు

**- జర్నలిస్టుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి త్వరలో భేటీ**

**- తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాసరెడ్డి**

**నిర్మల్ ఆగస్టు 29, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డుల మంజూరి ప్రక్రియను త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించబోతున్నారని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణం లో రహదారి బంగ్లాలో టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వర ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా గత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐ ఎన్ పి ఆర్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లతో మూడు దఫాలుగా చర్చలు జరిపామని చర్చల్లో భాగంగా ఒక హైపవర్ కమిటీ ఇన్ ఏర్పాటుచేసి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి రూట్ క్లియర్ చేసినట్టు వెల్లడించారు. సెప్టెంబర్ మొదటి వారంలో ముఖ్యమంత్రితో రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు ముఖ్యంగా ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడేషన్ కార్డుల మంజూరి విషయంలో ముఖ్యమంత్రి ప్రకటన చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుత అక్రిడేషన్ కార్డులు రాష్ట్రవ్యాప్తంగా 25వేల పైచిలుకు ఉన్నట్లు తెలిపారు. సెప్టెంబర్ నెలాఖరు వరకు అక్రిడేషన్ కార్డుల కాలపరిమితి ఉన్నందున ఈలోపు నూతన అక్రిడేషన్ల ప్రక్రియ ప్రారంభించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అత్యధిక అక్రిడేషన్లు ఉన్నట్లు తెలిపారు . హైదరాబాద్ జర్నలిస్ట్ సొసైటీ 70 ఎకరాల స్థలం విషయంలో సుప్రీంకోర్టు తీర్పు శుభ పరిణామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పట్ల నిబద్ధతగా ప్రభుత్వం ఉందన్నారు. పట్టణంలో నీ రహదారి బంగ్లాలో ఆయనకు ఘన స్వాగతం పలికి మీడియా అకాడమీ చైర్మన్ హోదాలో మొట్టమొదటిసారిగా హుజూర్ నగర్ విచ్చేసిన కే శ్రీనివాస్ రెడ్డిని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో పూలమాలలో శాలువాలతో ఆత్మీయ సన్మానం చేశారు. అనంతరం హుజూర్ నగర్ లో టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు పెద్ద కుమార్తె కోల ఉదయభాను ఫోటు ఉపేందర్ లకు ఇటీవల వివాహం జరగగా ఆ దంపతులను మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి ఆశీర్వదించారు. ఈ సమావేశంలో ఎన్. నరేందర్ రెడ్డి , బసవోజు శ్రీనివాసచారి, షేక్ జాన్ బాషా, దేవరం వెంకటరెడ్డి, ఇందిరాల రామకృష్ణ, ఇట్టి మల్ల రామకృష్ణ, కోమరాజు అంజయ్య, షేక్ నాగుల్ మీరా, బాదే రాము, మల్లం వెంకటేశ్వర్లు, ఆత్మూరు వెంకటేష్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మార్నింగ్ వాక్‌లో నేరుగా ప్రజల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే వివేక్

**- సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ**

**మందమర్రి టౌన్, ఆగస్టు 29, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని ఊరు మందమర్రి, ఎర్రగుంటపల్లి గ్రామాలలో గురువారం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మార్నింగ్ వాక్ లో పాల్గొని పలు కాలనీలో తిరుగుతూ వారి సమస్యలు తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలు డ్రైనేజీ, త్రాగునీటి, రోడ్డు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి



తీసుకువెళ్లగా, వీలైనంత త్వరగా మురికి కాలువల నిర్మాణం చేపట్టి, అనంతరం రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని, సమస్యలన్నింటిని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఊరు మందమర్రి వాగుపై వంతెన నిర్మాణం చేయాలని, వంతెన లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టి తీసుకురాగా, వంతెన సమస్య పరిష్కారానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పట్టణంలో పందుల సంచారం అధికంగా ఉందని వాటిని అరికట్టాలని కోరారు. ప్రభుత్వ పశు వైద్యశాలలో మందుల కొరత ఉందని తెలుపగా, సంబంధిత అధికారులతో చరవానిలో మాట్లాడి కావాల్సిన మందులు అందుబాటులో ఉంచాల్సిందిగా ఆదేశించారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని విద్యుత్ అధికారులను ఫోన్ లో ఆదేశించారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బొలిశెట్టి రాధ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ఇంజనీర్ ఏ అచ్యుత్, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాలను

# శాంతియుతంగా జరుపుకోవాలి

**-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ ఆగస్టు 29, సూర్య మేజర్ న్యూస్**

గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గణేష్ ఉత్సవాల నిర్వహణ పై ఆమె జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి ఉత్సవ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, వివిధ శాఖల జిల్లా అధికారులతో శాంతి సమావేశం (పీస్ కమిటీ) నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిర్మల్, భైంసా, ఖానాపూర్ పట్టణాలలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు పునరావృతం కాకుండా పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి గణేష్ మండపం వద్ద విద్యుత్, జనరేటర్ సౌకర్యం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పట్టణ ప్రధాన వీధుల గుండా రహదారులకు అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు. రహదారుల వెంబడి, మండపాల వద్ద ఎలాంటి విద్యుత్ లూజ్ వైర్లు, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను సూచించారు. నిమజ్జనం రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. నిర్మల్ పట్టణంలో బంగల్ పేట్ చెరువు వద్ద, అలాగే భైంసా పట్టణం లో గడ్డం వాగు ప్రాజెక్టు వద్ద బార్కేట్లు, క్రేన్లు, అంబులెన్స్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించి నిర్మల్ జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చేలా మతాలకతీతంగా ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో వినాయక ఉత్సవాలను ఘనంగా, శాంతియుతంగా జరుపుకునేలా పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. ప్రతి గణేష్ మండపం వద్ద సీసీ కెమెరాలతో పాటు నిరంతరం పోలీస్ బందోబస్తు, వాలంటీర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అధికశబ్దం వచ్చే డీజేలకు అనుమతి లేదని ఉత్సవ కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. బెల్ట్ షాపులను మూసివేసేలా పోలీసు ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శోభాయాత్ర సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మొబైల్ టాయిలెట్స్, అంబులెన్స్, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించుకునేలా హిందూ, ముస్లిం సోదరులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో భైంసా ఏ ఎస్పీ అవినాష్ కుమార్, మున్సిపల్ చైర్మన్ గంగ్రత్ ఈశ్వర్, డీఆర్ఓ భుజంగరావు, ఆర్డీవోలు కోమల్ రెడ్డి, రత్న కళ్యాణి, డీఎస్పీ గంగారెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ ఈ శ్రీనివాస్, నిర్మల్ భైంసా ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్లు రాజు, రాజేష్ కుమార్, మనోహర్, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## క్రీడా రంగంలో రాణించి ఉన్నత స్థాయిలో నిలువాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,29ఆగస్టు, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వం క్రీడా రంగాన్ని ప్రోత్సహిస్తూ అనేక విధాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో నిర్వహించిన క్రీడా పోటీలకు



హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యానచంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులు విద్యతో పాటు క్రీడా రంగంలో రాణించి ఉన్నత స్థాయిలో నిలువాలని అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం కలుగుతాయని,విద్యపై ఏకాగ్రత పెరుగుతుందని,స్నేహభావం పెంపొందుతుందని అన్నారు. క్రీడలతో నాయకత్వ లక్షణాలు అలవడుతాయని, జీవితంలో ఎంచుకున్న లక్ష్యాలను సాధించడంలో దోహదపడుతాయని అన్నారు. ఆటలలో గెలుపు, ఓటములు సహజమని, వీటిని సమానంగా తీసుకొని క్రీడా స్ఫూర్తితో నిజ జీవితంలో ముందుకు వెళ్ళాలని అన్నారు. జాతీయ స్థాయి క్రీడా పోటీలలో ఖో-ఖో, బాక్సింగ్‌లో ఈ పాఠశాల నుండి ఇద్దరు బాలికలు పాల్గొని తమ ప్రతిభ కనబరిచారని, ఇదే స్ఫూర్తితో మరింత మంది క్రీడా రంగంలో రాణించే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. విద్యాలయంలో ప్రేరణ ఉత్సవ్, పుస్తకోపహార్, పర్యావరణ దినోత్సవం, అంతర్జాతీయ యోగా దినోత్సవం తదితర అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు, విద్యార్థినీ,విద్యార్థులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మానవ జీవితంలో క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత

మానవ జీవితంలో క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని, క్రీడలతో శారీరకంగా, మానసికంగా ధృఢంగా ఉంటామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన ప్రభుత్వ ఉద్యోగులకు భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి కీర్తి రాజ్వీరులతో కలిసి మెడల్స్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మానవ జీవితంలో క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని, ప్రతి ఒక్కరు నిత్యం కొంత సమయం వ్యాయామం, క్రీడలకు కేటాయించినట్లయితే శారీరకంగా ధృఢంగా ఉండటంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని, చేసే పనిలో ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు. స్నేహభావం పెంపొందుతుందని, క్రీడలతో నాయకత్వ లక్షణాలు అలవడుతాయని, జీవితంలో ఎంచుకున్న లక్ష్యాలను సాధించడంలో దోహదపడుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారుల సంఘం అధ్యక్షులు దుర్గాప్రసాద్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతినాయక్, అధికారులు రవీందర్రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






వానాకాలం వరిధాన్యం కొనుగోలు

## ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్

**మంచిర్యాల,29ఆగస్టు, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో వానాకాలం వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోగల జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్లో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా వ్యవసాయ అధికారి కల్పన,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా రవాణా అధికారి సంతోష్కుమార్ లతో కలిసిరైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం వరిధాన్యంకొనుగోలు ప్రక్రియ ఎలాంటి



పొరపాట్లు లేకుండా సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో దాదాపు 1 లక్షా 50వేల ఎకరాలలో వరిధాన్యం సాగు చేయగా 1 లక్షా 98 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని, ఎ గ్రేడ్ రకానికి 2 వేల 320 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 300 రూపాయలు కనీస మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని తెలిపారు.ఈ క్రమంలో ధాన్యం సేకరణకు కావలసిన గన్నీ సంచులు, వేయింగ్ స్కేల్లు, లారీల నిర్వహణ అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని సమగ్ర కార్యచరణ రూపొందించాలని, వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొని సకాలంలో రైతులకు డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం విక్రయానికి కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా త్రాగునీరు, నీడ, విద్యుత్, కుర్చీలు ఇతర కనీస వసతులు కల్పించాలని, ప్రతి కొనుగోలు కేంద్రంలో ప్యాడీ క్లీనర్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో రైస్ మిల్లులకు తరలించేందుకు లారీలు, హమాలీల కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, తరలించిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు సకాలంలో ధాన్యాన్ని దిగుమతి చేసుకొని లారీలను తిరిగి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతుల సౌకర్యార్థం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, మెప్మా,డి.సి.ఎం.ఎస్. ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు నిర్వహించడం జరుగుతుందని, ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా మార్కెటింగ్ అధికారి, తూనికలు-కొలతల శాఖ అధికారి, రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు నల్మాసు కాంతయ్య, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా మేజర్ ధ్యాన్ చంద్ జన్మదిన వేడుకలు

**రామకృష్ణాపూర్, ఆగస్టు 29, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ పట్టణంలోని ఠాగూర్ స్టేడియంలో మేజర్ ధ్యాన్ చందు పుట్టినరోజు సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించుకోవడం జరిగింది ఈ క్రీడా దినోత్సవం సందర్భంగా మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి టెంకాయను సమర్పించడం కేక్ కట్ చేయడం జరిగింది తదనంతరం ధ్యాన్చంద్ యొక్క గొప్పతనాన్ని క్రీడాకారులకు వివరించడం జరిగింది తర్వాత క్రీడాకారులకు స్వీట్లు డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో వ్యాయామ విద్య ఉపాధ్యాయులు బెల్లం శీను, బోయిన్ శీను, దుబ్బ శీను, కుమారు సీనియర్ క్రీడాకారులు హరి రాకేష్, పందు, కుమార్ లు పాల్గొన్నారు.



## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ఆగష్టు 29, సూర్య మేజర్ న్యూస్**



విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.సుప్రసిద్ధ భారతీయ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినము పురస్కరించుకొని జాతీయ క్రీడ ఉత్సవాల్లో భాగంగా గురువారం ఎన్టీఆర్ స్టేడియంలో వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు.వివిధ క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సాయంత్రం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో బహుమతుల ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి తమకు ఇష్టమైన ఆటను ఎంచుకొని అందులో ప్రతిభ చూపాలన్నారు. క్రీడల వలన శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాస%శీ% కలుగుతుందని తెలిపారు. కోకో, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్ తదితర క్రీడల్లో విద్యార్థులకు, యువతకు క్రీడల లో శిక్షణ ఇచ్చి రాష్ట్ర, జాతీయస్థాయిలో పాల్గొని జిల్లాకు మంచి పేరు వచ్చే విధంగా ఉపాధ్యాయులు, యువజన క్రీడా శాఖ అధికారులు కృషి చేయాలని సూచించారు. అనంతరం క్రీడాకారులను కలెక్టర్ శాలువాతో సత్కరించి బహుమతులను అందించారు.ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, వివిధ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థిని , విద్యార్థులు పాల్గొన్నారు.

### విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

**భైంసా రూరల్,ఆగస్ట్ 29,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలంలోని చుచుంద్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి.సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని,ఆటలు ఆడడం వల్ల మంచి ఆరోగ్యం లభిస్తుందని,క్రీడా స్ఫూర్తి పెంపొందించుకోవాలని అన్నారు.అనంతరం విద్యార్థులకు వలు ఆటల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గణపతి, పండరి,జి.రాజేశ్వర్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ఆచార్య పాఠశాలలో ఘనంగా తెలుగు భాష,జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమాలు

**భైంసా రూరల్,ఆగస్ట్ 29,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం మహాగాం గ్రామంలోని ఆచార్య పాఠశాలలో గురువారం తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్,గిడుగు రామమూర్తి పంతులు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మధుకర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడాలలో చురుకుగా పాల్గొని రాణించాలని అన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ మాతృభాష తెలుగు పై పట్టు సాధించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు ఉన్నారు.

